క్లుప్తంగా

ఉత్తమ గ్రంథంగా 'తుర్రేబాజ్ ఖాన్'



తుర్రేబాజ్ ఖాన్ పుస్తకం ముఖ చిత్రం

కర్నూలు కల్చరల్: హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాల యం ఉత్తమ గ్రంథం పుర స్కారానికి 'తుర్రేబాజ్ ఖాన్' నాటకం ఎంపికైంది. జిల్లా ప్రముఖ చారిత్రక నవలా రచయిత ఎస్.డి.వి. అజీజ్ ఈ నాటకాన్ని రచించారు. విశ్వవిద్యా లయం వైస్ చాన్స్‌లర్ తాను రచించిన 'తుర్రే బాజ్ ఖాన్' నాటకం ఉత్తమ గ్రంథం పురస్కా రానికి ఎంపికై నట్లు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. త్వరలోనే పురస్కార ప్రదానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

పేదల ఆరోగ్యానికి భరోసా



వృద్ధురాలితో మాట్లాడుతున్న హేమలత

కర్నూలు(హాస్పిటల్): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదవారి ఆరోగ్యానికి మరింత భరోసా వస్తోందని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా కో ఆర్డినేటర్ హేమ లత చెప్పారు. శుక్రవారం ఆమె నగర శివా రులోని ఉల్చాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ స్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారి ఆరోగ్యానికి మరింత భరోసా ఇచ్చేలా, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్యసేవలు అందించాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దే శమని తెలిపారు. అనంతరం ఆమె గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీ లించారు. దోమ పుట్టుకను నివారించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్య క్రమంలో వైద్యులు డాక్టర్ రంగనాథ్, డాక్టర్ అశ్వినికుమార్, డాక్టర్ విజయమాధురి, డాక్టర్ హేమలత, హెచ్ఎస్. రఘు పాల్గొన్నారు.

ఆర్థిక భవనం నిర్మాణ పనులు పూర్తి చేయండి



పెండింగ్ పనుల వివరాలను తెలుసుకుంటున్న ట్రెజరీ అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో రూ.13.45 కోట్లతో చేపట్టిన సమీకృత ఆర్థిక భవనం నిర్మా ణపు పనులు పూర్తి చేయాలని ఆర్థిక శాఖ ఉన్న తాధికారులు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. కర్నూలులోని డీఐజీ బంగ్లా సమీపంలో ఆర్థిక భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జిల్లా ట్రెజరీ కార్యాలయం, స్టేట్ ఆడిట్ జిల్లా కార్యాలయం, ఏపీజీఎల్ఐ, పే అండ్ అకౌంట్స్ కార్యాలయా లను నిర్వహిస్తారు. భవనం పనులను ఈ నెల చివరిలోగా పూర్తి చేసి ఆర్థిక శాఖకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో జిల్లా ట్రెజరీ డీడీ రామచంద్రరావు, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి జయలక్ష్మి, ఎస్‌టీఓ పలనాటి సునీల్, ఇంజినీరింగ్ అధికారులు ఆర్థిక భవనాన్ని పరిశీలించారు. ఏఏ పనులు ఇంకా చేపట్టాల్సి ఉంది... ఈ పనులు పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుందనే విషయాలను ఇం జినీరింగ్ అధికారులతో చర్చించారు.

నేడు విద్యుత్ కోతలు

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలో శనివారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రావణ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 సబ్‌స్టేషన్లు, జోహరా పురం, శరీన్ నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, వార్త ఏరియా, సబ్‌స్టేషన్లు, 33, 11కేవీ ఫీడర్లు ఈ పనులు జరు గనున్నాయని పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా సరఫరా అందించే కాలనీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సర ఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల రెండో శనివారం చేపట్టే నిర్వహణ పనుల్లో భాగం గా ఈ కోతలు విధిస్తున్నామని, ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ సమస్యలపై స్పందించండి

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయ సమస్యలపై వెంటనే స్పం దించాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సం స్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక విద్యుత్ భవన్ నుంచి కింది స్థాయి అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణా లతో ఏర్పడే బ్రేక్ డౌన్స్, ఫీడర్ డౌన్, ట్రిప్పిం గ్స్, ఫ్యూజ్ ఆఫ్ కాల్, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజ్ కాలిపోవడం, ఎగ్రిఫ్యూజ్ పోవడం వం టి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పనులు చేయడంలో జాప్యం జరిగితే వినియో గదారులు అసౌకర్యానికి గురవుతారని, వారికి అందుబాటులో ఉండాలని సూచించారు.

మేమున్నామంటూ..

క్యాన్సర్ భయంకరమైన వ్యాధి. దీని వల్ల వచ్చే ఆరోగ్య ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రోజురోజుకూ జీవితం శల్యమై, శిథిలమై మరణించే వరకు ముప్పుతిప్పలు పెడతాయి. ఈ జబ్బు బాధితులకు మేమున్నామంటూ జీవిత చరమాంకంలో సేవ చేస్తున్నారు పాలియేటివ్ కేర్ వైద్య సిబ్బంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గత నాలుగేళ్లుగా క్యాన్సర్ రోగులకు ఉపశమన చికిత్స అందుబాటులో ఉంది.నేడు వరల్డ్ హాస్పిక్, పాలియేటివ్ కేర్ డే సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ప్రత్యేక కథనం.



- జీవిత చరమాంకంలో క్యాన్సర్ రోగులకు ఉపశమన చికిత్స
- పెద్దాసుపత్రిలో ప్రత్యేక విభాగం
- 2019 నుంచి ఇప్పటి వరకు 2,226 మంది ఓపీ, 1,186 మంది ఐపీ రోగులకు చికిత్స
- 890 మందికి ఇంటి వద్దకే వెళ్లి వైద్యం
- సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న కేఎంసీ పూర్వ విద్యార్థిని డాక్టర్ సుశీలారెడ్డి
- నేడు వరల్డ్ హాస్పిక్, పాలియేటివ్ కేర్ డే



పెద్దాసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ పెయిన్ అండ్ పాలియేటివ్ కేర్ యూనిట్

కర్నూలు(హాస్పిటల్): పాలియేటివ్ కేర్ అంటే ఉపశ మన చికిత్స. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 2019 ఏప్రిల్ 18వ తేదీన క్యాన్సర్ రోగులకు పాలియే టివ్ కేర్ సేవలు ప్రారంభమయ్యాయి. కర్నూలు మెడికల్ కాలేజి మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థిని, కెనడాలో నివాసం ఉంటున్న డాక్టర్ సుశీలారెడ్డి సహ కారంతో పెయిన్ రిలీఫ్ అండ్ పాలియేటివ్ కేర్ యూనిట్ వారు కర్నూలులో ఈ కేంద్రా న్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక మెడికల్ ఆఫీసర్, నలుగురు నర్సులు, నలుగురు వార్డుబాయ్‌లు/ఆయాలు ఉన్నారు. వీరందరికీ డాక్టర్ సుశీలారెడ్డి నేరుగా వారి ఖాతాలో జీతాలు జమ చేస్తున్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక విభాగం, వసతి, సౌకర్యాలు, మందులు, చికిత్సను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రోగులకు ఎక్కడా లభించని నొప్పి నివారిణి మందులైన మార్ఫిన్ సల్ఫేట్‌ను సైతం ఉచితంగా తెప్పించి ఇస్తోం ది. వైద్యసేవలను క్యాన్సర్ విభాగం వైద్యులు పర్యవేక్షి స్తున్నారు. ఇందులో పనిచేసే సిబ్బందికి పాలియేటివ్ కేర్‌లో ఆరు వారాల పాటు ప్రత్యేక చికిత్స అందిం చారు. ఈ కేంద్రానికి యూరోపియన్ సొసైటీ ఆఫ్ మె డికల్ ఆంకాలజి గుర్తింపు కూడా ఉంది. ఇలాంటి గుర్తి ంపు ఉన్న కేంద్రాలు దేశంలో 18 మాత్రమే ఉన్నాయి.

కుటుంబసభ్యుల కంటే మిన్నగా సేవలు

ఆసుపత్రిలోని పేయింగ్ బ్లాక్‌లో ఉన్న పాలియేటివ్ కేర్ యూనిట్‌లో 10 పడకలు ఉన్నాయి. ప్రస్తుతం రేడి యాలజి ఆంకాలజిస్టు డాక్టర్ సంధ్యారాణి, నర్సు లు సుజాత, రేష్మ, సురేఖ, సందీప్‌కుమార్ సేవలందిస్తు న్నారు. ఈ విభాగానికి ప్రతిరోజూ ఆరుగురైనా ఓపీ చికిత్సకు వస్తుంటారు. ఇన్‌పేషంట్లుగా 6 నుంచి 10 మంది దాకా ఉంటారు. ఇందులో పేదల నుంచి ధన వంతుల దాకా చేరి చికిత్స పొందిన వారు ఉన్నా రు. పేద, ధనిక అన్న తేడా లేకుండా అందరికీ ఒకే విధ మైన సేవలు ఇక్కడ లభిస్తున్నాయి. తీవ్ర బాధాకర మైన పరిస్థితుల్లో, జీవిత చరమాంకంలో, విపరీతమైన క్యాన్సర్ నొప్పులతో రోగులు ఇక్కడ చేరి చికిత్స పొం దుతుంటారు. వీరికి ఇక్కడి వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో వైద్యసేవలు అందిస్తున్నారు. వారికి అయిన

పాలియేటివ్ కేర్‌లో ఐదేళ్లుగా అందుతున్న సేవలు

సంవత్సరం	ఓపీ రోగులు	ఐపీ రోగులు	హోమ్ కేర్ చికిత్స
2019	286	160	385
2020	347	232	451
2021	637	285	54 [illegible]
2022	785	305	----
2023	211	204	----
మొత్తం	2,226	1,186	890

గాయాలను శుభ్రం చేయడం, అందులో పురుగులు ఉంటే తొలగించడం, కట్లు కట్టడం, మలమూత్రాదు లను సైతం తీసేయడం వంటి సేవలన్నీ ఇక్కడి నర్సులే నిర్వహిస్తారు. ఈ సేవలను కుటుం బసభ్యులు కూడా చేయరని రోగులు చేతులెత్తి వారికి నమస్కరిస్తూ ఉంటారు. ఇక్కడ అందే వైద్యసేవల కారణంగా వారంలో చనిపోతారనుకున్న వారు మరో రెండు, మూడు నెలల పాటు నొప్పి రహితంగా జీవనం సాగిస్తున్నారు.

ఎంతో బాధగా ఉంటుంది



నేను ఏడాదికి పైగా ఇక్కడ పనిచేస్తున్నాను. ప్రతిరోజూ ఈ విభాగంలో నేను ఆరుగురు రోగులకైనా చికిత్స అందిస్తూ ఉంటాను. ఇందుకోసం పాలియేటివ్ కేర్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాను. వీరు ఇక బతకరని, కొన్నిరోజుల్లో మరణిస్తారని తెలిసి వారికి చికిత్స అందిస్తూ ఉంటే ఎంతో బాధగా ఉం టుంది. మరెవ్వరికీ ఇలాంటి పరిస్థితి రాకూడని వారిని చూస్తే అనిపిస్తూ ఉంటుంది.

–డాక్టర్ కె. సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, క్యాన్సర్ విభాగం

చనిపోతారని తెలిసినా !



ఇంట్లో సరిగ్గా పట్టించుకోని పరిస్థితుల్లో కొందరు, ఇంటి వద్ద ఉండి బాధ పడే కంటే ఇక్కడ కాస్త చికిత్స తీసుకోవడం మేలని వచ్చేవారు మరికొందరు ఉంటారు. ఇందులో కొందరికీ గాయాలై పుండ్లలో పు రుగులు పట్టి ఉం టాయి. వాటిని ఓపికగా తీసివేసి గాయాలకు కట్లు కట్టి ఉపశమన వైద్య సేవలు అందిస్తూ ఉంటాము. మేము వీరికి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాము. నలుగురు శిక్షణ పొందిన ఆయాలు కూడా ఇక్కడ సేవలం దిస్తారు. –ఎస్.సుజాత, రేష్మ, నర్సులు

20 వరకు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కర్నూలు (లీగల్) : ఒక రూపాయి స్టాంపునకు బదులు రూ.20 స్టాంపు బిళ్లను వాడాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు చేస్తున్న నిరసనను ఈనెల 20వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి చక్రపాణి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కర్నూలు బార్ అసోసియే షన్ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వారు తెలియజేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ నిర్ణయం వల్ల న్యాయవాదులే కాక కక్షిదారులు చాలా రకాలుగా ఇబ్బందులు పడే అవకాశముంద ని, తమ నిర్ణయాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సాగు నీటిని పొదుపుగా వాడాలి

కర్నూలు సిటీ: శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కు వగా ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితులను బట్టి హం ద్రీనీవా కాలువకు 20 నుంచి 30 రోజుల వరకు మాత్రమే నీరు ఇవ్వడం జరుగుతుందని హంద్రీనీవా ఎస్ఈ డి.రామగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం 849.5 అడుగులు, 78.924 టీఎంసీల నీరు మాత్రమే ఉంద న్నారు. మాల్యాల నుంచి 834 అడుగులు(53.85 టీఎంసీలు)ముచ్చుమరి లిఫ్ట్ నుంచి 810 అడుగులు (34.29 టీఎంసీలు)వరకు మాత్రమే నీటిని పంపు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం పవర్ జనరేషన్ కోసం పక్క రాష్ట్రం వారు రోజుకు 2 టీఎం సీల నీటిని వినియోగిస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో హంద్రీనీవా కాలువ నీటిపై ఆధారపడిన రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా విని యోగించుకోవాలన్నారు.

బాధ్యతతో పనిచేయండి

కర్నూలు(రాజ్‌విహార్): వినియోగదారులకు సేవ లందించడంలో బాధ్యతగా పనిచేయాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు రూరల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వై. సుబ్బన్న సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక పవర్ హౌస్‌లోని తన కార్యాలయంలో కింది స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలం దించడమే మన కర్తవ్యమని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.

ప్రతి ఇంటికీ ఆరోగ్య భరోసా

- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి
- కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్
- 3 వ వార్డులో మెడికల్ క్యాంపు

కర్నూలు (టౌన్) : ప్రతి ఇంటికీ ఆరోగ్య భరోసా ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక 3 వ వార్డు పరిధిలోని బండిమెట్టలో 6, 7, 8 సచివాలయాల్లో జగ నన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ శిబి రానికి మంచి స్పందన వచ్చింది. ఆయా సచివాల యల పరిధిలో ఉన్న పేదలు, మహిళలు, వృద్ధులు వైద్య శిబిరానికి తరలి వచ్చి సేవలు పొందారు. ఎమ్మెల్యే మెడికల్ క్యాంపును సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఆరోగ్య పరంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వమే ఉచితంగా అవసరమైన సేవలు అం దిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం లో పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. పేదల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి పెద్ద పీట వేశారన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద అన్ని రకాల పరీక్షలు ఉచి తంగా చేయడమే కాక అవసరమైన మందులు, కళ్ల అద్దాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో 3 వ వార్డు కార్పొరేటర్ షాజహ పర్వీన్, ఖాదర్‌బాషా, క్లస్టర్ ఇన్‌చార్జ్ మాబూసబాయ్, ఖుద్దుస్, షబ్బీర్, కరీమూల్లా, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ పథకాలు

కర్నూలు(రాజ్‌విహార్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి సిఫార్సు లేకుం డా అర్హులందరికీ అందజేస్తున్నట్లు కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక 46వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నరసింహారెడ్డి నగర్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిం చారు. అలాగే స్థానిక సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానిక ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాల కు ఎవరి సిఫార్సు అవసరం లేదన్నారు. అర్హతే ప్రామాణికమన్నారు. సచివాలయ వలంటీర్ల ద్వారా పథకాలను, పౌర సేవలను ప్రజల వద్దకే చేర్చుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్ వాసు, నాయకులు శౌరి విజయకు మారి, సరేష్, ఆంజనేయులు, విజయభాస్కర్ రెడ్డి, కమల్‌బాషా, కిరణ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కర్నూలు (రాజ్‌విహార్): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో వైఎస్సార్‌సీపీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం రాత్రి 48వ వార్డు రోజా వీధిలో టీడీపీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారిని ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీకిలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలు, పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని



అన్నారు. పార్టీలో చేరినవారిలో రోజా ప్రాంతానికి చెందిన ఎస్ఏ బాషా, ఖాదర్, వలి, నబీ, ఇంతియాజ్, రాజు, అబ్దుల్ రహిమాన్, ఫెరోజ్, రహమాన్, సలీం, శ్రీనివాసులు, శేఖర్, రాహిల్, ఫాజిల్, ఆశీం, సాధిక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్పొరే టర్లు, నాయకులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

కర్నూలు (టౌన్) :జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ అన్నారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడి యంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, ఖో-ఖో, రైఫిల్ షూటింగ్, స్విమ్మింగ్ పూల్ వంటి క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. కార్యక్రమంలో వ్యాయామ విద్యా ఉపా ధ్యాయుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, శేఖర్, ఎండీ బాషా, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీఈఓ కార్యాలయ సహాయ సంచాలకులు శామ్యూల్ పాల్

పతకాలు సాధించాలి

కర్నూలు (టౌన్): ఈనెల 14 నుంచి 16 వరకు వైఎ స్ఆర్ కడప జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జూని యర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడా కారులు పాల్గొన్ని పతకాలు సాధించాలని న్యాయవాది శ్రీధర్‌రెడ్డి, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి రుద్రారెడ్డి సంయుక్తంగా వెల్లడించారు. రాష్ట్ర పోటీల్లో పాల్గొంటున్న జట్టుకు శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో క్రీడా దుస్తులు అందజేశారు. జట్టులో సభ్యులుగా జగదీష్, రియాజ్, అభి, మహేష్, భువనేష్, సాగర్, జనార్దన్, సంపత్, ప్రసాద్, రాజు, షేక్షావలి, వహీద్, కార్తీక్, విశ్వనాథ్, రహమాతుల్లా, కోచ్‌గా కీర్తి వెంకటేష్, మేనేజర్‌గా దుర్గా ప్రసాద్ వ్యవహరిస్తారన్నారు

15న సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక పోటీలు

కర్నూలు (టౌన్): ఈనెల 15 వ తేదీ ఉదయం 9 గం టలకు స్థానిక బి. క్యాంపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫుట్‌బాల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 17 సంవ త్సరాల వయస్సు కలిగి ఉండాలని ఆధార్‌కార్డు జిరా క్స్‌తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9030900569 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

లబ్ధిదారులకు టిడ్కో గృహాల కేటాయింపు వేగవంతం

కర్నూలు (టౌన్) : నగర శివారులో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ భార్గ వ్‌తేజ అన్నారు. శుక్రవారం స్థానిక నగరపాలక నూతన కౌన్సిల్ హాలులో టిడ్కో, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, వార్డు సంక్షేమ కార్యదర్శులు సం యుక్త ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల కేటాయింపులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ కర్నూలు వాసులకు సంబంధించి 6 వేల 12 టిడ్కో ఇళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. సమావేశంలో టీపీఆర్‌ఓ వెంకటలక్ష్మి, సిటీ మేనేజర్ మురళీ టిడ్కో మేనేజర్ పెంచలయ్య పాల్గొన్నారు.

పెండింగ్ ఫారాల పరిశీలనకు చర్యలు

- పాణ్యం నియోజకవర్గ అధికారులకు జేసీ నారపురెడ్డిమౌర్య ఆదేశం

కర్నూలు(సెంట్రల్): పెండింగ్‌లోని ఫారం-6,7,8 లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలని పాణ్యం నియోజవకర్గ ఈఆర్‌ఓ, జేసీ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పాణ్యం నియోజకవర్గ ఓటరు జాబితా సవరణపై ఆ నియోజకవర్గ రాజకీయపార్టీల ప్రతినిధులు, అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ..నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి వస్తే తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు పనులు అక్టోబర్‌లోపు పూర్తయ్యే పాఠశాలల్లోనే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించాలని అధికా రులకు సూచించారు. ఓటర్ల జాబితాలో రెండు శాతం కంటే ఎక్కువ అడ్మిషన్స్‌ను చేసిన వాటిని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ఫారం-6 డిస్పో జ్‌కు దరఖాస్తుదారుడి చిరునామా కోసం ఆధార్ కార్డు, వయస్సు నిర్ధారణ కోసం పదో తరగతి మార్కుల జాబితాను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఫారం-7కు సంబంధించి ఓటరు చనిపోయి ఉంటే కచ్చితంగా డెత్ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. లేదం టే ఇరుగు పొరుగు వారితో నిర్ధారణ చేసుకోవాల న్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రతినిధులు అనుమంతరెడ్డి, సురేష్ మాట్లాడుతూ..కొన్ని చోట్ల టీడీపీ నాయకులు అనవసరంగా తమ పార్టీ సానుభూతి పరుల ఓటర్లను తొలగించేందుకు ఫిర్యాదులు చేస్తున్నారని, అలాంటి వాటిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. కార్యక్ర మంలో కల్లూరు, ఓర్వకల్ తహసీల్దార్లు రమేష్‌బాబు, శివప్రసాదరెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న జేసీ మౌర్య

టీహెచ్‌ఆర్ కిట్లు పంపిణీ చేయండి

గర్భిణులు, బాలింతలకు నాణ్యత ప్రమాణాలు పాటించి టీహెచ్‌ఆర్ (టేక్ హోం రైస్) కిట్లను అంద జేయాలని జేసీ మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆమె మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ అంశాలపై ఐసీడీఎస్ సిబ్బంది, మెడికల్, పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ..అంగన్‌వాడీలకు వచ్చే పిల్లల ఎత్తు, బరువులను ప్రతినెలా మొదటి వారంలో తీసేలా సీడీపీఓలను ఆదేశించాలన్నారు. అలాగే రక్త హీనతతో బాధపడుతున్న గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే నాడు-నేడు కింద నూతన అంగన్‌వాడీల భవన నిర్మాణాలు త్వరగా చేపట్టాల న్నారు. ఐసీడీఎస్ పీడీ వెంకట లక్ష్మమ్మ, వైద్య ఆరోగ్య శాఖ, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.

కమర్షియల్, బహుళ అంతస్తుల నిర్మాణదారులకు నోటీసులు

కర్నూలు(సెంట్రల్): నగరంలో అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులు, కమర్షియల్ కాంప్లె క్సల నిర్మాణదారులను గుర్తించి నోటీసులు ఇచ్చామని కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కమి షనర్ శుక్రవారం లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మ ణ్‌రెడ్డికి నివేదించారు. 'నిబంధనలకు పాతర..అక్ర మాల జాతర' శీర్షికన కర్నూలు మునిసిపల్ కార్పొ రేషన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై 2023 జులై 7వ తేదీన సాక్షిలో ప్రచురితమైన కథనాన్ని అప్పట్లో లోకాయుక్త సుమోటోగా తీసుకొని విచార ణకు ఆదేశించింది. ఈ క్రమంలో మున్సిపల్ కమిష నర్ నగరంలో 1,701 అక్రమ నిర్మాణాలకు సబం ధించి నోటీసులు జారీ చేశారు. అంతేకాక ప్లానింగ్ కార్యదర్శులతో నిత్యం తనిఖీలు చేయించడంతో పాటు ప్రాపర్టీ ట్యాక్స్, ఆస్తి పన్నులను సక్రమంగా వసూలు చేసేందుకు ఒక యాప్‌ను తయారు చేసి నట్లు నివేదించడంతో లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి కేసును మూసివేశారు.

అంతర్ చర్చి క్రీడా పోటీలు

కర్నూలు (టౌన్) : గిప్సన్ సెంట్రల్ బాప్టిస్టు చర్చి సంఘ వార్షికోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్థానిక ఎస్‌టీబీసీ కళాశాల క్రీడా మైదానంలో అంతర్ చర్చి క్రీడా పోటీలు నిర్వ హిస్తున్నట్లు చర్చి కార్యదర్శి మాధవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ప్రార్థనా మందిరం వార్షికోత్సవం

కర్నూలు (టౌన్) : నగరంలోని స్థానిక సి.క్యాంప్ ప్రార్థన మందిరం 55వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగీకులుగా ఒంగోలుకు చెందిన క్రైస్ట్ హౌస్ ఆఫ్ వర్షిప్ ఫౌండర్ రెవరెండ్ పి.జాన్ కాల్విన్ హాజరై దైవసందేశమి చ్చారు. సి.క్యాంప్ ప్రార్థన మందిరం సంఘ కాపరి రెవరెండ్ గంటా కరుణసాగర్, ప్రార్థన మందిరం అధ్యక్షుడు ఆకెపోగు భాస్కర్, కార్యదర్శి సునిల్ కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీసాయిక్రిష్ణలో ఘనంగా ఫ్రెషర్స్ డే

కర్నూలు సిటీ: స్థానిక రామచంద్రానగర్‌లోని శ్రీసాయి క్రిష్ణ డిగ్రీ కాలేజీలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. అనంతరం శ్రీసాయిక్రిష్ణ విద్యా సంస్థల అధినేత గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. అం తకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో జార్జ్ విద్యా సంస్థల అధినేత డా.ఆదిమూలపు సతీష్, అకడమిక్ డైరెక్టర్ రోసిరెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సీఈఓ సుజన్ కళ్యాణ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాటసానిని సన్మానిస్తున్న శ్రీసాయిక్రిష్ణ విద్యా సంస్థల అధినేత గోవర్ధన్ రెడ్డి, తదితరులు

కులద్రోహులపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు కల్చరల్: ఆర్యవైశ్య సంఘం నాయకు లుగా చలామని అవుతూ కుల ద్రోహులుగా వ్యవ హరిస్తున్న గుబ్బ చంద్రశేఖర్, ద్వారకానాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటే శ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రకాష్ నగర్‌లోని ఆవోపా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ద్వారకానాథ్ ఆర్య వైశ్య మహా సభకు రూ.50 లక్షలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా చేతులెత్తేశారని పేర్కొన్నారు. వీరు సంఘంలో పెద్ద మనుషులుగా చెప్పుకుంటూ సంఘం పతనానికి కారకులుగా నిలుస్తున్నారని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా మహాసభ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక అడ్డదారిలో అధ్యక్షుడిగా ప్రకటించుకుని చలామని అవుతు న్నారని విమర్శించారు. గుబ్బ చంద్రశేఖర్ కాశీ అన్నపూర్ణ సత్రం కమిటీ సభ్యుడిగా ఉన్న సమ యంలో సత్రాన్ని అడ్డం పెట్టుకొని దానిని క్లబ్‌గా మార్చారన్నారు. రూములకు డబ్బులు ఇవ్వకుం డా వాటిని వాడుకుంటూ ఆర్యవైశ్య మహాసభ ప్రతిష్టతను దిగజార్చారన్నారు. సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు మహేష్, సుబ్బారావు, రాజగోపాల్, అనిత, జవహర్ బాబు, శేషగిరి శెట్టి, రత్న ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీరుల త్యాగాలను గుర్తించుకోవాలి

కర్నూలు (న్యూసిటీ) : వీరుల త్యాగాలను దేశ పౌరు లందరూ గుర్తించుకోవాలని రాయలసీమ విశ్వవి ద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎ.ఆనందరావు విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్సిటీలో అమృత కలశ యాత్ర కార్య క్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తమవంతు మట్టి, బియ్యాన్ని సేకరిం చి యువ కేంద్రానికి పంపారు. కార్యక్రమంలో రెక్టార్‌సీవీ కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ సుందరానంద పుచ్చ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్, ప్రో గ్రాం అధికారి జి.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ యూనివర్సిటీలో..

డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేప ట్టిన ఆ యాత్రలో విద్యార్థులు, సిబ్బంది, ఎన్ఎస్ ఎస్ వలంటీర్లు మట్టి, బియ్యం సేకరించిన కలశా లతో యూనివర్సిటీ నుంచి నెహ్రూ యువ కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లి ఆ యువ కేంద్రం కో ఆర్డినేటర్ రాహుల్‌కు కలశాలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జేఎండీ.షఫీ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాల్ కృ పాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌యూలో సేకరించిన మట్టి, బియ్యంతో వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్, విద్యార్థులు